
సాక్షి
పశ్చిమగోదావరి
శుక్రవారం । 26 । ఏప్రిల్ । 2024



పేదలకు అండగా జగన్ పాలన
ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమం పేద కుటుంబాలకు అండగా నిలిచిందని మంత్రి కారుమూరి నాగేశ్వరరావు అన్నారు. IIలో ▸



సరస్వతీదేవిగా రాట్నాలమ్మ
రాట్నాలకుంటలో రాట్నాలమ్మ తిరునాళ్లలో భాగంగా అమ్మవారు మూడో రోజు సరస్వతీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. IIలో ▸



భారీగా చేరికలు
ఎన్నికల సమీపిస్తున్న సమయంలో వైఎస్సార్‌సీపీలో చేరికలు మరింత జోరందుకున్నాయి. ఇతర పార్టీల నేతలు భారీగా వచ్చి చేరుతున్నారు. IIలో ▸

న్యూస్‌రీల్

నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు



అధికారులతో మాట్లాడుతున్న పోలీస్ పరిశీలకుడు శైలేష్‌కుమార్ సిన్హా

భీమవరం: ఎన్నికల సంఘ నిబంధనలకు అనుగుణంగా పారదర్శకత, నిష్పక్షపాతంతో ఎన్నికల విధులు నిర్వహించాలని సాధారణ ఎన్నికల ప్రత్యేక పోలీసు పరిశీలకుడు శైలేష్‌కుమార్ సిన్హా అన్నారు. ఎన్నికల నిర్వహణ తీరును పరిశీలించేందుకు జిల్లాకు విచ్చేసిన ఆయన భీమవరంలోని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో గురువారం పోలీస్ అధికారులతో సమీక్షించారు. పోలీసు అధికారులు చేపట్టాల్సిన విధులు, విధి విధానాలపై దిశానిర్దేశం చేశారు. ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకునేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. కోడ్ ఉల్లంఘనలపై సకాలంలో చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా ఎస్పీ అజిత, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) వి.భీమారావు, డీఎస్పీలు డీఎస్‌ఆర్‌వీఎస్‌ఎన్ మూర్తి, వి.నారాయణ స్వామిరెడ్డి, జి.శ్రీనివాసరావు, ఎం.సత్యనారాయణ, వెంకట నారాయణ, నున్న మురళీకృష్ణ, యుగంధర్ బాబు, సీఐ పీవీజీ తిలక్ తదితరులు పాల్గొన్నారు.

102 మంది.. 164 నామినేషన్లు
భీమవరం (ప్రకాశంచౌక్): నామినేషన్ల ప్రక్రియలో చివరి రోజైన గురువారం జిల్లాలో దాఖలైన నామినేషన్ల వివరాలను కలెక్టర్ సుమిత్‌కుమార్ ప్రకటనలో తెలిపారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా భీమవరంలో 8 మంది అభ్యర్థులు 8 సెట్లు, తాడేపల్లిగూడెంలో 15 మంది అభ్యర్థులు 16 సెట్లు, నరసాపురంలో ఏడుగురు అభ్యర్థులు ఏడు సెట్లు, ఆచంటలో 8 మంది అభ్యర్థులు 9 సెట్లు, తణుకులో 6 మంది అభ్యర్థులు ఏడు సెట్లు, ఉండిలో పది మంది అభ్యర్థులు పది సెట్లు, పాలకొల్లులో 13 మంది అభ్యర్థులు 16 సెట్లు నామినేషన్లను సమర్పించారన్నారు. ఇప్పటివరకు మొత్తంగా 102 మంది అభ్యర్థులు 164 సెట్లు నామినేషన్లు దాఖలు చేశారని కలెక్టర్ పేర్కొన్నారు.

కేవీకేల పాత్ర కీలకం



శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న దృశ్యం

తాడేపల్లిగూడెం: ఉద్యాన పంటలలో నూతన సాంకేతిక ద్వారా మరింత లాభసాటిగా సాగు, మార్కెటింగ్ సాధ్యపడుతుందని డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉప కులపతి టి.జానకిరామ్ అన్నారు. యూనివర్సిటీ పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రాల్లో పనిచేస్తున్న ఉద్యాన, సస్యరక్షణ శాస్త్రవేత్తలకు శిక్షణ కార్యక్రమం గురువారం రెండో రోజు ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సాంకేతిక విధానాలను రైతులకు పరిచయం చేయడంలో కేవీకేల పాత్ర ప్రముఖమన్నారు. నూతన పరిశోధనలు, వాటి ఫలితాలు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పనిచేసే కేవీకే శాస్త్రవేత్తలకు అందిస్తామన్నారు. ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయ సంచాలకులు డాక్టర్ కేఎస్ఎస్ నాయక్, విస్తరణ సంచాలకులు డాక్టర్ కరుణశ్రీ, డాక్టర్ ఎల్.నారం నాయుడు మాట్లాడారు.

ప్రశాంతంగా ప్రవేశ పరీక్షలు
ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల్లో 5,6,7,8 తరగతుల్లో ప్రవేశాలకు ఏపీఆర్ఎస్ కామన్ అడ్మిషన్ టెస్ట్, ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు ఏపీఆర్‌జేసీ, డిగ్రీ కళాశాలల్లో ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు డీసీ సెట్ పరీక్షలు గురువారం ప్రశాంతంగా జరిగాయి. ఉదయం జరిగిన ఏపీఆర్ఎస్ కామన్ అడ్మిషన్ టెస్ట్‌కు 2,185 మందికి 1,663 మంది హాజరయ్యారు. ఏపీఆర్‌జేసీ పరీక్షకు 1,935 మందికి 1,661 మంది హాజరయ్యారు. డీసీ సెట్ పరీక్షకు 51 మందికి 33 మంది హాజరయ్యారు. జిల్లాస్థాయి అబ్జర్వర్ డీఆర్‌ఓ ఒక కేంద్రాన్ని, జిల్లా విద్యాశాఖాధికారి ఒక కేంద్రాన్ని, ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ కేంద్రాలను పరిశీలించారు.

చెంతకు వచ్చి.. చింతలు తీర్చి

నేనున్నానని..
మీకేం కాదని..

- ఆపన్నులకు సీఎం జగన్ భరోసా
- సమస్యలు ఆలకించి.. సత్వర పరిష్కారానికి చర్యలు
- భీమవరంలో 11 మందికి గంటలోనే రూ.లక్ష చొప్పున సాయం
- ఉమ్మడి జిల్లా పర్యటనల్లో అండగా నిలిచిన ముఖ్యమంత్రి
- సత్వర స్పందనపై బాధితుల హర్షం



భీమడోలు మండలం పూళ్లకు చెందిన అందుగుల లాజర్ తనయుడు నవదీప్, నూతలపాటి మార్తమ్మ, యలమంచిలి మండలం కనకాయలంకకు చెందిన చిల్లే సుమతి సమస్య తెలుసుకుంటున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి (ఫైల్)

సాక్షి, భీమవరం: ఆపదంటూ వచ్చిన వారిని ఆదుకోవడమే కాదు.. వారి సమస్యలకు సత్వర పరిష్కారం చూపడంలోనూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముందుంటారు. ఆయన ఏ జిల్లా పర్యటనకు వెళ్లినా తన కోసం ఎదురుచూస్తున్న వారి చెంతకు వెళ్లి వారి చింతలు తీర్చడం పరిపాటి. అదే తరహాలో భీమవరం పర్యటనకు వచ్చిన సందర్భంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన పలువురి సమస్యలను ఆలకించిన సీఎం జగన్ గంటలోనే ప్రభుత్వ సాయం అందించి వారి బతుకుల్లో వెలుగులు నింపారు.

కేవలం గంట వ్యవధిలోనే..
జగనన్న విద్యాకానుక విడుదల చేసేందుకు 2023 డిసెంబరు 29న భీమవరం వచ్చిన సీఎం జగన్‌ను తిరుగు ప్రయాణమవుతున్న సమయంలో హెలిప్యాడ్ వద్ద పలువురు కలిసి తమ ఇబ్బందులు తెలిపారు. వీరిలో అనారోగ్యంతో బాధపడుతున్నవారు కొందరైతే, భర్త మృతితో దిక్కుతోచని స్థితిలో ఉన్నవారు మరికొందరు. వారి సమస్యలు విని వెంటనే స్పందించిన సీఎం జగన్ ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున సత్వర సాయం విడుదలకు అప్పటి కలెక్టర్ పి.ప్రశాంతికి ఆదేశాలిచ్చారు. ఈ మేరకు కేవలం గంట వ్యవధిలోనే కలెక్టర్ ప్రశాంతి, అప్పటి జేసీ ఎస్.రామసుందర్‌రెడ్డి లబ్ధిదారులకు రూ.లక్ష చొప్పున ఆర్థికసాయం అందించారు.

వెలుగులు నింపారంటూ..
అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న గుడాల అపర్ణ జ్యోతి (తిరుపతిపురం, అత్తిలి మండలం), కంతేటి దుర్గభవాని (దెందులూరు మండలం శ్రీరామవరం), అందుగుల లాజర్ తనయుడు నవదీప్ (భీమడోలు మండలం పూళ్ల), నూతుల మార్తమ్మ (భీమడోలు మండలం పూళ్ల), కోరాడ వీర వెంకట సత్యనారాయణ (భీమడోలు మండలం పాలసానపల్లి), చిల్లి సుమతి (యలమంచిలి మండలం దొడ్డిపట్ల) తనయుడు జాన్‌ప్రిన్స్‌కు వైద్యం నిమిత్తం సాయం అందించారు. అలాగే ఎల్లమల్లి అన్నపూర్ణ (నరసాపురం 29వ వార్డు), తేతలి గీత (ఏలూరు ఫైర్‌స్టేషన్ సెంటర్)కు పరిహారంగా ఆర్థిక సాయం అందజేశారు. కడలి నాగలక్ష్మి (నరసాపురం మండలం ఎల్‌బీ చర్ల)కి భూపరిష్కారం నిమిత్తం, మరో ఇద్దరికి ఆర్థిక సాయం అందించి ఔదార్యాన్ని చాటారు. అలాగే సీఎం జగన్ గతంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పర్యటనకు విచ్చేసిన సందర్భంలోనూ పలువురు సమస్యలు ఆలకించి తక్షణ సాయం మంజూరు చేశారు. ఆయన మంచి మనసు తమ జీవితాల్లో వెలుగులు నింపిందని, సీఎం జగన్‌కు జీవితాంతం రుణపడి ఉంటామంటూ బాధితులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

జగన్ మేలు మరువలేం
సరాల బలహీనత సమస్యతో చాలా ఇబ్బంది పడేదాన్ని. వైద్యం చేయించుకుందామంటే రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబం. గతేడాది డిసెంబర్‌లో జగన్ సార్‌ను భీమవరం వెళ్లి కలిశాను. అక్కడ నన్ను ఆయన ఆప్యాయంగా పలకరించి నా సమస్యను అడిగి తెలుసుకున్నారు. వైద్యం, మందుల నిమిత్తం రూ.లక్ష సాయం అందజేశారు. వైద్యం కోసం అధికారులను ఆదేశించారు. దీంతో భీమవరంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో లక్షలాది రూపాయల వైద్యం ఉచితంగా చేయించారు. ఇప్పుడు ఆరోగ్యంతో కోలుకున్నాను. సీఎం జగన్ సార్ మేలు మరువలేం. ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటాం.

– నూతలపాటి మార్తమ్మ, పూళ్ల, భీమడోలు మండలం

నా బిడ్డ ఆరోగ్యం జగనన్న చలవే
మా అబ్బాయి జాన్ ప్రిన్స్‌కు ఏడాది వయసు నుంచి కిడ్నీ సమస్య ఉంది. ఐదేళ్లుగా హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయిస్తున్నాం. పేద కుటుంబం కావడంతో రూ.లక్షల్లో అప్పులు చేశాం. గత డిసెంబర్‌లో సీఎం జగన్ సార్ భీమవరం వచ్చిన సమయంలో ఆయన్ను కలిసి మా అబ్బాయి పరిస్థితి వివరించాం. వెంటనే స్పందించి ప్రిన్స్ వైద్యానికి రూ.లక్ష మంజూరు చేశారు. వైద్య బిల్లుల కోసం చేసిన ఖర్చు నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.4 లక్షల సాయం తర్వాత అందించారు. దీంతో అప్పులు తీర్చి మెరుగైన వైద్య అందిస్తున్నాం. ప్రస్తుతం ప్రిన్స్ కోలుకుని చదువుకుంటున్నాడు.

– చిల్లే సుమతి, కనకాయలంక, యలమంచిలి మండలం

మా బతుకుకు దారి చూపారు
నాలుగేళ్ల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో నా భర్త మృతి చెందారు. అప్పటికే మాకు మూడేళ్ల పాప ఉంది. కుటుంబాన్ని పోషించుకునేందుకు దిక్కులేని పరిస్థితుల్లో ఉండగా భీమవరం వచ్చిన సీఎం జగనన్నను కలిశాను. నా దీన స్థితిని చూసి వెంటనే స్పందించారు. తక్షణమే రూ.లక్ష సాయం అందించారు. బతుకుతెరువుకు ఏదైనా ఉద్యోగం చూపించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. మూడు నెలల్లోనే నాకు నరసాపురం ప్రభుత్వాస్పత్రిలో మహిళా సెక్యూరిటీ గార్డు ఉద్యోగం ఇచ్చారు. నెలకు రూ.10,500 జీతం వస్తుంది. పాప 2వ తరగతి చదువుతుంది. జగనన్న చేసిన మేలు వల్లే మేం నిశ్చింతగా బతుకుతున్నాం.

– ఎల్లమల్లి అన్నపూర్ణ, నరసాపురం



నరసాపురానికి చెందిన ఎల్లమల్లి అన్నపూర్ణకు చెక్కు అందిస్తున్న కలెక్టర్ ప్రశాంతి (ఫైల్)

నా కుమారుడికి నయమైంది
మా అబ్బాయి నవదీప్ ఫిట్స్ సమస్యతో బాధపడుతున్నాడు. ఎక్కడపడితే అక్కడ పడిపోయేవాడు. అప్పులు చేసి వైద్యం చేయించినా ఏమాత్రం ఫలితం లేదు. గతేడాది సెప్టెంబర్‌లో 16న కాపు నేస్తం కార్యక్రమానికి నిడదవోలు వచ్చిన సీఎం జగన్‌ను ఉంగుటూరు ఎమ్మెల్యే వాసుబాబు సహకారంతో వెళ్లి కలిశాం. వెంటనే మెరుగైన వైద్యానికి ఆదేశించగా అదేరోజు సాయంత్రం హైదరాబాద్‌లో సిటీ న్యూరో ఆస్పత్రిలో చేర్పించారు. ఐదు రోజుల్లో నవదీప్ సాధారణ స్థితిలోకి చేరుకున్నాడు. సుమారు రూ.3.50 లక్షల ఖర్చును ప్రభుత్వం భరించింది. ఇప్పుడు అందరినీ గుర్తుపట్టడంతో పాటు తోటి పిల్లలతో ఆనందంగా ఆడుకుంటున్నాడు. మందుల నిమిత్తం నెలకు రూ.5 వేలు ఖర్చవుతుండగా గతేడాది డిసెంబర్‌లో భీమవరం వచ్చిన సీఎం జగన్‌ను మరలా కలిస్తే మా బాబుని గుర్తుపట్టి పలకరించారు. మందుల కోసం రూ.లక్ష సాయం అందించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండగా మా అమ్మాయి భార్గవికి కడుపులో కణితి రాగా ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ పథకంలో ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు.

– అందుగుల జయశ్రీ, పూళ్ల, భీమడోలు మండలం

ముస్లిం వ్యతిరేకి మోదీ



నేషాద్ మొహిద్దీన్

తాడేపల్లిగూడెం (టీఓసీ): స్వాతంత్ర్య భారతదేశంలో ఇప్పటి వరకూ ఏ ప్రధాని చేయని విధంగా నరేంద్ర మోదీ ముస్లిం మతానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని వైఎస్సార్‌సీపీ జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎస్‌కే నేషాద్ మొహిద్దీన్ విమర్శించారు. పట్టణంలో గురువారం ఆయన మాట్లాడుతూ మతాలకు అతీతంగా రాజ్యాంగం ఉందని, అయితే ప్రధాని మోదీ మతాల మధ్య చిచ్చు పెట్టి, విభజించు పాలించు అనే సూత్రాన్ని అమలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మెజార్టీ వర్గాల ఓట్లు పొందేందుకు రాజస్తాన్, ఉత్తరప్రదేశ్ ఎన్నికల ప్రచార సభల్లో మోదీ ముస్లింలను కించపరిచేలా మాట్లాడటం విచారకరమన్నారు. ప్రచారంలో ఒక మతాన్ని విమర్శించడం ఎన్నికల కోడ్ నిబంధనలకు వ్యతిరేకమన్నారు. ఎన్నికల సంఘం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

గూడెంలో నా గెలుపు ఖాయం

డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ



వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ. చిత్రంలో ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల




తాడేపల్లిగూడెంలో డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ నామినేషన్ ఊరేగింపులో పార్టీ శ్రేణుల సందడి

తాడేపల్లిగూడెం: వైఎస్సార్‌సీపీ తాడేపల్లిగూడెం నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా డిప్యూటీ సీఎం, దేవదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ గురువారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఆర్‌ఓ కె.చెన్నయ్యకు రెండు సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. నరసాపురం ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల, మాజీ ఎమ్మెల్యే ఈలి నాని, అప్పడా వైస్ చైర్మన్ వడ్డి రఘురాం ఉన్నారు. అనంతరం మంత్రి కొట్టు సత్యనారాయణ విలేకరులతో మాట్లాడుతూ ప్రతిపక్షాలు కాడిపడేశాయని.. తన గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నామినేషన్‌కు అశేష జనవాహిని రావడంతోనే తన గెలుపు ఖాయమైందన్నారు. జనం, భారీ ర్యాలీని చూసి ప్రత్యర్థుల తలలు వాలిపోయాయన్నారు. ప్రత్యర్థి అభ్యర్థి పోటీ చేస్తున్న పార్టీ మీద నమ్మకం లేనట్టు ఆయన మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రతిఒక్కరూ జగన్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, సంక్షేమ ప్రభుత్వం కొనసాగాలని ఆశిస్తున్నారన్నారు. గూడెంలో సెటిల్‌మెంట్, రౌడీయిజం గ్యాంగులు ఏ సమయంలో వచ్చి దౌర్జన్యం చేస్తాయో అని భయపడుతున్నారని, అభివృద్ధికి చిరునామాగా శాంతి భద్రతలను పరిరక్షించే వాడిగా తనను ప్రజలంతా భావిస్తున్నారని అన్నారు. ఈ ఎన్నికలు పేదలకు పెత్తందారులకు మధ్య జరుగుతున్న యుద్ధమని, ప్రత్యర్థులంతా అధర్మం పక్షాన ఉన్న కౌరవసేన అయితే ధర్మం పక్షాన నిలిచిన పాండవులులా సీఎం జగన్ ఉన్నారన్నారు. ఎన్నికలలోపే కూటమిలో అంతర్గత కలహాలు బయటపడతాయన్నారు. శకుని పాత్ర పోషించే నాయకుడు కూడా తాడేపల్లిగూడెం కూటమిలో ఒకరిగా ఉన్నారన్నారు. గూడెంలో ప్రశాంత వాతావరణాన్ని కాపాడే బాధ్యతను తాను తీసుకుంటానని, ఎల్లప్పుడు ప్రజల పక్షాన ఉంటానని మంత్రి కొట్టు అన్నారు. ప్రజలంతా వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

మళ్లీ వచ్చేది జగనన్న ప్రభుత్వమే
మళ్లీ వచ్చేది జగనన్న ప్రభుత్వమే అని నరసాపురం ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల అన్నారు. పేదలకు అండగా నిలిచిన ఈ ప్రభుత్వమే జగన్ నాయకత్వంలో తిరిగి వస్తుందన్నారు. జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో పేద కుటుంబాల్లో లబ్ధి పొందిన వారంతా మరలా ఆయన్నే కోరుకుంటున్నారన్నారు. గతంలో పింఛన్ కోసం వృద్ధులు అగచాట్లు పడేవారని, వైఎస్సార్‌సీపీ పాలనలో ప్రతినెలా ఒకటో తేదీన వేకువజామునే ఇంటికే పింఛన్ అందిస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తనను, ఎమ్మెల్యేగా కొట్టు సత్యనారాయణను గెలిపించాలని కోరారు.

పార్టీలు మారడంలో దిట్ట అంజిబాబు

- కేడర్‌ను పట్టించుకోని వైనం
- ఇప్పటికే కాంగ్రెస్, టీడీపీలకు ఝలక్
- జనసేన అభ్యర్థిగా బరిలోకి..
- ఓడితే పరిస్థితి ఏంటని జనసేన కేడర్ బెంబేలు
- అంటీముట్టనట్టుగా టీడీపీ, బీజేపీ



భీమవరం: ఆయనొక వ్యాపారవేత్త.. దివంగత వైఎస్సార్ రాజకీయ భిక్షతో తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు.. తర్వాత జరిగిన ఎన్నికల్లో పార్టీ ఫిరాయించి టీడీపీలో చేరి ఎమ్మెల్యే అయ్యారు. మరలా టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందారు. అనంతరం ఐదేళ్ల పాటు పార్టీ కేడర్‌ను కనీసం పట్టించుకోలేదు. హఠాత్తుగా తెరపైకి వచ్చి ప్రస్తుత ఎన్నికల్లో జనసేన పార్టీలో చేరి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిచారు భీమవరం మాజీ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు). ఎన్నికలకో జెండా పట్టుకుని అనంతరం ఆ పార్టీ కేడర్‌ను గాలికి వదిలేయడంలో ఆయన దిట్ట. కృష్ణా జిల్లాకు చెందిన అంజిబాబు భీమవరంలో స్థిరపడ్డారు. 2009లో వైఎస్సార్ పిలుపు మేరకు భీమవరం కాంగ్రెస్ అభ్యర్థిగా తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఐదేళ్ల పాటు నియోజకవర్గ ప్రజలకు, పార్టీ కేడర్‌కు ఉపయోగపడకపోగా తన అనుచరులు, పార్టీ కేడర్‌ను వదిలి 2014 ఎన్నికల్లో టీడీపీ పంచన చేరి మరలా ఎమ్మెల్యే అయ్యారు. 2019 ఎన్నికల్లో తిరిగి టీడీపీ అభ్యర్థిగా పోటీచేసిన ఆయన వైఎస్సార్‌సీపీ అభ్యర్థి చేతిలో ఓటమి చెందారు. అప్పటి నుంచి పార్టీ కార్యక్రమాలకు ముఖం చాటేసి, కేడర్‌కు దూరంగా ఉన్న అంజిబాబు ఇప్పుడు జనసేనలో చేరి కూటమి అభ్యర్థిగా పోటీలో ఉన్నారు.

కనీసం సంప్రదించకుండా..
అంజిబాబు ఏ పార్టీ నుంచి పోటీ చేసినా ఆ పార్టీ పటిష్టత, నాయకులు, కార్యకర్తల బాగోగుల గురించి పట్టించుకోలేదనే విమర్శలు ఉన్నాయి. పార్టీ మారిన సమయాల్లో అప్పటివరకు తన వెన్నంటి ఉన్న నాయకులు, కార్యకర్తలను కనీసం సంప్రదించిన దాఖలాలు లేవు. దీంతో ఆయన్ను నమ్ముకున్న నాయకులు, కార్యకర్తలను గాలికి వదిలివేయడం పరిపాటి అనే విమర్శలు ఉన్నాయి. ఇటీవల జనసేనలో చేరి బరిలో నిలిచిన అంజిబాబు ఓటమి పాలైతే తమ పరిస్థితి ఏంటని ఆ పార్టీ శ్రేణులు ఆందోళన చెందుతున్నాయి. ఆయనకు పార్టీలు మారడం, కేడర్‌ను పట్టించుకోకపోవడం మామూలే అయినా ఆయన కోసం పనిచేసే తమ పరిస్థితి ఏంటని జనసేన కేడర్ బెంబేలెత్తుతున్నారట. దీంతో మిత్రపక్ష టీడీపీ, బీజేపీతోపాటు సొంత పార్టీ జనసేన కేడర్ కూడా ఆయనతో అంటీముట్టనట్టుగా వ్యవహరిస్తున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది.

పాలిసెట్‌కు ఏర్పాట్లు పూర్తి
పెంటపాడు: పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశాల కోసం ఈనెల 27న జరిగే పాలిసెట్‌కు ఏర్పాట్లు పూర్తిచేసినట్టు జిల్లా కో ఆర్డినేటర్, గూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డి.ఫణీంద్ర ప్రసాద్ ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 22 కేంద్రాల్లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తారని, 7,338 విద్యార్థులు హాజరుకానున్నారన్నారు. విద్యార్థులు మరిన్ని వివరాలకు సెల్:94901 04336లో సంప్రదించాలని కోరారు.

జిల్లాకు ఆరుగురు ఎన్నికల పరిశీలకులు

భీమవరం (ప్రకాశంచౌక్): జిల్లాలో ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేలా ఆరుగురు ఎన్నికల పరిశీలకులు జిల్లాకు వచ్చినట్టు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సుమిత్‌కుమార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రత్యక్ష పర్యవేక్షణకు జనరల్, పోలీస్, వ్యయ పరిశీలకులను జిల్లాకు నియమించారన్నారు.

- **ఎం.దీవ:** ఆచంట, పాలకొల్లు, నరసాపురం, భీమవరం నియోజకవర్గాలకు ఎన్నికల సాధారణ పరిశీలకులుగా వ్యవహరిస్తారు. ఫోన్ 08816– 299633, సెల్:91824 08687 నంబర్లలో ఆమె అందుబాటులో ఉంటారు.
- **ఎల్.నిర్మలరాజ్:** తణుకు, తాడేపల్లిగూడెం, ఉండి నియోజకవర్గాలకు ఎన్నికల సాధారణ పరిశీలకులుగా వ్యవహరిస్తారు. ఫోన్ 08816-299631, సెల్:91824 04268 నంబర్లలో అందుబాటులో ఉంటారు.
- **పియూష్ శుక్లా:** పార్లమెంట్ నియోజకవర్గ వ్యయ పరిశీలకుడిగా అన్ని నియోజకవర్గాలకు ఎన్నికల వ్యయ పరిశీలకులుగా వ్యవహరిస్తారు. ఫోన్: 08816-299632, సెల్: 9182406871 నంబర్లలో అందుబాటులో ఉంటారు.
- **శైలేష్‌కుమార్:** అన్ని నియోజకవర్గాలకు ఎన్నికల పోలీస్ పరిశీలకులుగా వ్యవహరిస్తారు. ఫోన్: 08816-299636, సెల్: 9182401630 నంబర్లలో అందుబాటులో ఉంటారు.
- **మోహల్ అగర్వాల్:** ఆచంట, పాలకొల్లు, నరసాపురం ఎన్నికల వ్యయ పరిశీలకులుగా వ్యవహరిస్తారు. ఫోన్: 08816-299634, సెల్: 91824 04116 నంబర్లలో అందుబాటులో ఉంటారు.
- **విక్రమాదిత్య మీనా:** తణుకు, తాడేపల్లిగూడెం, ఉండి, భీమవరం నియోజకవర్గాలకు ఎన్నికల వ్యయ పరిశీలకులుగా వ్యవహరిస్తారు. ఫోన్: 08816– 299635, సెల్: 9182404117 నంబర్లలో అందుబాటులో ఉంటారు.

నేరుగా కలిసి ఫిర్యాదు చేయొచ్చు
ఎన్నికల ఉల్లంఘనలకు సంబంధించిన ఫిర్యాదులను, అర్జీలను భీమవరం కాస్మోపాలిటన్ క్లబ్ రూమ్ నంబర్. 303 నందు ఆయా నియోజకవర్గాల ఎన్నికల పరిశీలకులను నేరుగా కలిసి అందించవచ్చని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పనిదినాల్లో రోజూ ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు స్వయంగా కలిసి అందజేయవచ్చన్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితిని స్వయంగా సమీక్షించేందుకు ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటిస్తారన్నారు. ఏదైనా సమాచారం ఉంటే ప్రజలు వారిని కలిసి తెలియజేయవచ్చని కలెక్టర్ సూచించారు.

శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్టుకు రూ.10 లక్షల విరాళం

ద్వారకాతిరుమల: శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్టుకు ఒక భక్తుడు గురువారం రూ.10 లక్షలను విరాళంగా అందజేశారు. విజయవాడలోని కరెన్సీ నగర్‌కు చెందిన కేతినేని రత్నాకరరావు, లక్ష్మీ శమంతకమణి దంపతులు ముందుగా స్వామి, అమ్మ వార్లను దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఈ విరాళం చెక్కును శమంతకమణి తాతయ్య, నాన్నమ్మ అయిన నందివాడ మండలం రామాపురానికి చెందిన కీర్తిశేషులు నెక్కంటి ఆదినారాయణ, మాణిక్యామ్మ దంపతుల జ్ఞాపకార్థం ఆలయ ఈఓ వేండ్ర త్రినాథరావుకు అందజేశారు. ఈ సందర్భంగా దాత దంపతులకు ఆయన విరాళం బాండ్ పత్రాన్ని అందించారు.

పేదలకు అండగా జగన్ పాలన

- మంత్రి కారుమూరి నాగేశ్వరరావు
- తణుకు 12వ వార్డులో ప్రచారం


తణుకు 12వ వార్డులో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న మంత్రి కారుమూరి

తణుకు అర్బన్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమం పేద కుటుంబాలకు అండగా నిలిచిందని రాష్ట్ర మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకు 12వ వార్డులో గురువారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబుకు ఓటు వేస్తే సంక్షేమానికి నీళ్లొదిలినట్లే అన్న విషయాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలని సూచించారు. ఈ 58 నెలల కాలంలో జగనన్న అందించిన సంక్షేమాన్ని చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లిద్దరూ డబ్బు పంచిపెడుతున్నారని, ప్రజలను సోమరులు చేస్తున్నారంటూ విమర్శించారని, తీరా ఎన్నికల సమయం వచ్చేప్పటికి అదే సంక్షేమాన్ని మేము కూడా ఇస్తామనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఏరు దాటాక తెప్పతగలేసే చంద్రబాబును ప్రజలు నిన్ను నమ్మం బాబూ అంటున్నా సిగ్గులేకుండా ప్రజల్లోకి వస్తున్నాడని అన్నారు. ప్రతినెలా ఇంటిగుమ్మంలోకి వచ్చి పింఛను ఇచ్చే విధానాన్ని చంద్రబాబు ఎన్నికల అధికారులకు ఫిర్యాదులు చేసి నిలుపుదల చేశాడని అటువంటి దుర్మార్గుడిని ఇంటి గుమ్మంలోకి రానివ్వవద్దన్నారు. జగనన్న ఏర్పాటు చేసిన వలంటీర్ వ్యవస్థ దేశ వ్యాప్తంగా కీర్తి సాధిస్తే అటువంటి వ్యవస్థను చంద్రబాబు, దత్తపుత్రుడు కలిసి దుర్భాషలాడారని మహిళలను కిడ్నాప్‌లు చేయిస్తున్నారని వ్యాఖ్యలు చేయడం మన దౌర్భాగ్యమన్నారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రజలను కలిసి తణుకు అసెంబ్లీ అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా గూడూరి ఉమాబాలను ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ చిట్టూరి శ్రీవెంకట సుబ్బారావు, సామంతుల అప్పారావు, ఎలిపే చిన్ని, ఇళ్ల నాగేశ్వరరావు, ఖాన్ బాషా, పెనుమాల రాజేష్, కుడుపూడి చంద్రరావు, పాట్ల సురేష్, డి.ప్రకాష్, విన్నకోట బాబు తదితరులు పాల్గొన్నారు.

రెండు ఓట్లూ ఫ్యాన్ గుర్తుకు వేసి గెలిపించండి

మార్టేరులో శ్రీరంగనాథరాజు ఎన్నికల ప్రచారం


మార్టేరులో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు

పెనుమంట్ర: మార్టేరు గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్ నాయకత్వంలో వైఎస్సార్ సీపీదేనని ఆచంట ఎమ్మెల్యే, జిల్లా పార్టీ అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. గురువారం మార్టేరులో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ పక్కా గృహాలు నిర్మించడమే కాకుండా కోట్లాది రూపాయలు సంక్షేమ పథకాల ద్వారా మహిళల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుకే వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా గూడూరి ఉమాబాలను గెలిపించాలని కోరారు. మహిళలు ఎదురువచ్చి హారతులిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ కర్రి వెంకట నారాయణరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణి, సర్పంచ్ మట్టాకుమారి రాము, ఉప సర్పంచ్ కర్రి వేణుబాబు, ఎంపీటీసీ సభ్యులు కర్రి అనురాధజోగిరెడ్డి, గుడిమెట్ల లక్ష్మణ్‌రెడ్డి, వెలగల నారాయణరెడ్డి, కొవ్వూరి బ్రహ్మేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

మీతోనే ఉన్నా.. మీ వెంటే ఉంటా

భీమవరం 1వ వార్డు ప్రచారంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్


భీమవరం 1వ వార్డులో ప్రచారంలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం (ప్రకాశం చౌక్) : మీతోనే ఉన్నానని, మీ వెంటే ఉంటున్నానని, ఎన్నికల్లో ప్రజలంతా తనను ఆదరించి మరోసారి గెలిపించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ కోరారు. భీమవరం వన్‌టౌన్‌లోని 1వ వార్డులో గురువారం గ్రంధి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమవరం నియోజకవర్గాన్ని మెట్రో సిటీ స్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని, ప్రతి వార్డులో సీసీ రోడ్లు, డ్రెయిన్లు మరెన్నో అభివృద్ధి పనులు చేశామన్నారు. తాను చేసిన అభివృద్ధి ల్యాండ్ మార్క్‌గా కనిపిస్తున్నాయని, నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేశామన్నారు. ప్రచారంలో ప్రజలు ఆదరిస్తున్న తీరు చూస్తుంటే రాష్ట్రంలో 175 సీట్లకు 175 సీట్లను కచ్చితంగా గెలుచుకుని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. అదే మాదిరిగా 25 ఎంపీ సీట్లు కూడా గెలుచుకుంటామని స్పష్టం చేశారు. భీమవరం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, పార్లమెంట్ అభ్యర్థిగా గూడూరి ఉమాబాలను ప్రజలు అఖండ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ మేడిది జాన్సన్, గ్రంధి రవితేజ, ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహారాజు, పట్టణ అధ్యక్షులు తోట భోగయ్య, కామన నాగేశ్వరరావు, పంతం సతీష్,, పాలవెల్లి మంగ, అల్లూరి నాగవల్లి, పేరిచర్ల సత్యనారాయణ రాజు, కోడె యుగంధర్, కొల్లి ప్రసాద్, తిరుమాని ఏడుకొండలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ డబుల్ సెంచరీ ఖాయం

కొల్లేరు తీర గ్రామాల్లో ప్రచారంలో ఉండి అభ్యర్థి పీవీఎల్ నర్సింహరాజు


సిద్ధాపురంలో ప్రచారం చేస్తున్న పీవీఎల్ నర్సింహరాజు

ఆకివీడు: జగనన్న ప్రభుత్వం అమలుజేసిన సంక్షేమ, అభివృద్ధికి ప్రజలు పూర్తి సంతృప్తి చెంది వచ్చే ఎన్నికల్లో రెండు ఓట్లూ ఫ్యాన్ గుర్తుకు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని వైఎస్సార్ సీపీ ఉండి అసెంబ్లీ అభ్యర్థి పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. కొల్లేరు తీర గ్రామాలైన సిద్ధాపురం, కాళింగగూడెం, చినమిల్లిపాడు, రాజులపేట, కోళ్లపర్రు, అప్పారావుపేట, గుమ్ములూరు, చినకాపవరం, తరటావ గ్రామాల్లో గురువారం పీవీఎల్ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో దారి పొడవునా మహిళలు పీవీఎల్‌కు హారతులిచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ 175 అసెంబ్లీ స్థానాలు, 25 లోక్‌సభ స్థానాలు కలుపుకుని మొత్తం 200 (డబుల్ సెంచరీ) కొట్టబోతున్నామని చెప్పారు. టీడీపీ కంచుకోటగా చెప్పుకునే ఉండి నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో వైఎస్సార్ సీపీ పాగా వేయడం ఖాయమన్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ, ప్రజా శ్రేయస్సును కోరుతూ, ప్రజా సమస్యల్ని పరిష్కరిస్తున్న తనను, ఎంపీ అభ్యర్థిని గూడూరి ఉమాబాలకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి, ఏఎంసీ చైర్మన్ ఎస్కే రసూల్ బీబీ, భీమవరం అసెంబ్లీ పరిశీలకులు మోటుపల్లి గంగాధరరావు, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పళ్ళెం అరుణ కుమారి, జెడ్పీటీసీ సభ్యులు వేగేశ్న వెంకట్రాజు, ఎంపీపీ కఠారి జయలక్ష్మీ, త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ, మెప్మా అధ్యక్షురాలు మోరా జ్యోతి, మండల, పార్టీ పట్టణ అధ్యక్షులు అన్యెం కృష్ణ, అంబటి రమేష్, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ నంద్యాల సీతారామయ్య, ఇందుకూరి నారాయణరాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ ఎండీ.మస్తాన్‌వలీ పాల్గొన్నారు.

ట్రాక్టర్‌ను ఢీకొని యువకుడి దుర్మరణం


ఘటనా స్థలంలో ప్రమాదం దృశ్యం


పాలకొల్లు సెంట్రల్ : బైక్‌పై వెళుతూ ఓవర్‌టేక్ చేస్తూ ట్రాక్టర్‌ను ఢీకొన్న ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందగా, మరో యువకుడికి గాయాలయ్యాయి. వివరాలిలా ఉన్నాయి. లంకలకోడేరు పెదపేటకు చెందిన కె.శ్రీజు (21), యన్నాబత్తుల బన్నీ ఇద్దరూ గురువారం వ్యక్తిగత పనుల నిమిత్తం ద్విచక్రవాహనంపై పాలకొల్లు వెళ్లి తిరిగివస్తున్నారు. పాలకొల్లు - పామర్రు (భీమవరం) ప్రధాన రహదారిలో భగ్గేశ్వరం గ్రామం వద్దకు వచ్చేసరికి ముందు వెళుతున్న ట్రాక్టర్‌ను అధిగమించే ప్రయత్నంలో ట్రాక్టర్‌ను ద్విచక్రవాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో శ్రీజు అక్కడికక్కడే మృతి చెందగా, బన్నీకి తీవ్రగాయాలయ్యాయి. బన్నీని స్థానిక ఆసుపత్రికి అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం భీమవరం తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్సై బాదం శ్రీనివాసరావు తెలిపారు.

లారీ ఢీకొని వ్యక్తి మృతి

భీమవరం: బైక్‌పై వెళుతుండగా లారీ ఢీకొనడంతో ఓ వ్యక్తి మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి. ఎంఎస్ నగర్‌కు చెందిన కె.గౌరీ నాయుడు (55), కొవ్వాడపుంతకు చెందిన కె.శివ బైక్‌పై బుధవారం రాత్రి వెళుతుండగా ఉండి వైపు వెళుతున్న లారీ ఢీకొంది. ఈ ఘటనలో గౌరీనాయుడు అక్కడికక్కడే మృతి చెందగా, శివ గాయాలపాలై చికిత్స పొందుతున్నాని ఎస్సై జి.ప్రసాద్ చెప్పారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సరస్వతీదేవి అలంకరణలో రాట్నాలమ్మ దర్శనం


పుష్పయాగోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు


సరస్వతీదేవి అలంకరణలో రాట్నాలమ్మవారు

పెదవేగి : శ్రీరాట్నాలమ్మ తిరునాళ్లల్లో భాగంగా మూడోరోజు అమ్మవారు సరస్వతీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. రాట్నాలకుంటలోని అమ్మవారి ఆలయంలో బుధవారం రాత్రి పుష్పయాగోత్సవం వైభవంగా నిర్వహించారు. గురువారం ఉదయం 6 గంటల నుంచి విఘ్నేశ్వర పూజ నవగ్రహ మండపార్చన, పరిసర దేవాతార్చన శ్రీ అమ్మవారికి కుంకుమార్చనలు చేశారు. ఉదయం 8 గంటలకు హనుమాన్ చాలీసా, సాయంత్రం 6 గంటలకు అమ్మవారికి కుంకుమార్చన మంగళహారతి మంత్రపుష్పం, ప్రసాదవితరణ చేశారు. ఏలూరు వారిచే మ్యాజిక్ షో, రాత్రి 7 గంటలకు సహస్ర కమల పూర్వక సువర్ణ పుష్పోత్సవం జరిపారు. ఆసన్నగూడెం వారిచే దుర్యోధన ఏకపాత్రాభినయం, రాత్రి 8 గంటలకు సత్యహరిశ్చంద్ర పౌరాణిక నాటకం భక్తులను అలరించింది. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు


అత్తిలిలో మంత్రి కారుమూరి నాగేశ్వరావు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ నాయకులు

అత్తిలి: మండలంలోని బొంతువారిపాలేనికి చెందిన టీడీపీ నేతలు, కార్యకర్తలు మంత్రి కారుమూరి నాగేశ్వరరావు సమక్షంలో గురువారం వైఎస్సార్ సీపీలో చేరారు. పార్టీలో చేరిన టీడీపీ నాయకులు మల్లుల తిరుపతయ్య, మల్లుల మురళీకృష్ణ, పంపన మణికంఠ, ఎం సురేష్‌లకు మంత్రి కారుమూరి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో అత్తిలి ఏఎంసీ చైర్మన్ బుద్దరాతి భరణీ ప్రసాద్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ, అంతర్వేది, బుంగా పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి ఓఎన్‌జీసీ శ్రీనివాసరెడ్డి


శ్రీరంగనాథరాజు సమక్షంలో పార్టీలో చేరిన పులగం శ్రీనివాసరెడ్డి

పెనుమంట్ర : మార్టేరు గ్రామానికి చెందిన ఓఎన్‌జీసీ రిటైర్డు ఉద్యోగి పులగం శ్రీనివాసరెడ్డి మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు సమక్షంలో కుటుంబ సభ్యులు, అనుచరులతో కలిసి వైఎస్సార్‌సీపీలో చేరారు. మార్టేరులో ఎన్నికల ప్రచార పాదయాత్ర నిర్వహిస్తున్న శ్రీరంగనాథరాజు శ్రీనివాస్‌రెడ్డికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. శ్రీనివాసరెడ్డి సతీమణి పులగం అచ్యుత పార్వతి గతంలో మండలంలోని కొయ్యేటిపాడు గ్రామ ఉప సర్పంచ్‌గా పని చేశారు. ఎమ్మెల్యేగా శ్రీరంగనాథరాజును, ఎంపీ అభ్యర్థిగా గూడూరి ఉమాబాలను గెలిపించడం ద్వారా వైఎస్ జగన్‌ను సీఎంను చేయడానికి తమ వంతు కృషిచేస్తామని శ్రీనివాసరెడ్డి చెప్పారు.

టీడీపీ, జనసేన నుంచి చేరిక


ప్రసాదరాజు సమక్షంలో పార్టీలో చేరిన కొప్పర్రు గ్రామస్తులు

నరసాపురం రూరల్ : నరసాపురం మండలం కొప్పర్రు గ్రామంలో గురువారం జనసేన, తెలుగుదేశం పార్టీల నుంచి పెద్ద ఎత్తున చీఫ్ విప్, స్థానిక ఎమ్మెల్యే ప్రసాదరాజు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి ప్రసాదరాజు కండువాలు కప్పి ఆహ్వానించారు. వీరిలో వీరవల్లి ప్రసాద్, కోమటి వెంకన్న, ఇంజేటి గోపి తదితరులు ఉన్నారు.

రేషన్ డీలర్‌కు ఐదేళ్ల జైలు శిక్ష

ఏలూరు ఐదో అదనపు జిల్లా జడ్జి, మహిళా కోర్టు న్యాయమూర్తి జి.రాజేశ్వరి తీర్పు

ఏలూరు (టూటౌన్): ఒంటరి మహిళను పెట్రోల్ పోసి చంపేస్తానని బెదిరించిన కేసులో నేరం రుజువు కావడంతో రేషన్ డీలర్‌కు ఐదేళ్ల జైలు శిక్ష, రూ.వెయ్యి జరిమానా విధిస్తూ ఏలూరు ఐదో అదనపు జిల్లా జడ్జి, మహిళా కోర్టు న్యాయమూర్తి జి.రాజేశ్వరి గురువారం తీర్పు చెప్పారు. ఏపీపీ డీఈ రామాంజనేయులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి పట్టణానికి చెందిన తూము రాఘవేంద్ర అవినాష్ బాబు రేషన్ డీలర్. అతనికి చెందిన డిపోలో రేషన్ సరుకులు తీసుకోవడానికి ఓ వివాహిత వెళ్లగా, ఆమె సెల్ నంబర్ తీసుకుని తరచూ ఫోన్లు చేయడంతో ఆమె భర్తకు తెలిసి విభేధాలు వచ్చి విడాకులు తీసుకున్నారు. తరువాత బాధిత మహిళ తాడేపల్లిగూడెంలోని తన సోదరుడు ఇంటి వద్ద ఉంటూ ఒక బట్టలషాపులో సేల్స్ గర్ల్‌గా చేరింది. ఇది తెలుసుకున్న రాఘవేంద్ర అవినాష్‌బాబు తాడేపల్లిగూడెంలోని బాధిత మహిళ వద్దకు వెళ్లి తన వల్లే కాపురం పోయిందని, పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి లోబర్చుకున్నాడు. బాధిత మహిళ సోదరుడు, పెద్దల వద్ద ఆమెను వివాహం చేసుకుంటానని ఒప్పుకున్నాడు. బాధితురాలికి విడాకుల కారణంగా వచ్చిన రూ.మూడు లక్షల నగదును కూడా నిందితుడు వ్యాపారంలో పెట్టుబడి కోసం తీసుకుని మోసం చేశాడు. అయితే వివాహం చేసుకోమని బాధితురాలు నిందితుడిని కోరగా ఇంకోసారి వివాహం చేసుకోవాలని అడిగితే పెట్రోల్ పోసి చంపేస్తానని బెదిరించి భయాందోళనకు గురిచేశాడు. దీనిపై బాధితురాలు 2019 జూన్ 14న తాడేపల్లిగూడెం పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీనిపై అప్పటి ఎస్సై బి.వెంకటేశ్వరరావు కేసు నమోదు చేశారు. ఈ కేసులో నిందితుడికి ఐదేళ్ల జైలు శిక్ష విధిస్తూ జడ్జి జి.రాజేశ్వరి తీర్పు వెలువరించారు.

కంప్యూటేషనల్ ల్యాబ్‌ను ప్రారంభించిన చాన్సలర్

నూజివీడు: స్థానిక ట్రిపుల్ ఐటీలోని సెంట్రల్ లైబ్రరీలో రూ.80 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన కంప్యూటేషనల్ ల్యాబరేటరీని ఆర్జీయూకేటీ చాన్సలర్ ఆచార్య కేసీ రెడ్డి గురువారం ప్రారంభించారు. దీనిలో భాగంగా అధిక కాన్ఫిగరేషన్ కలిగిన 60 డెస్క్‌టాప్‌లను ఏర్పాటు చేశారు. ఈ ల్యాబ్ విద్యార్థులకు సాంకేతికత, కంప్యూటింగ్‌కు చెందిన విభిన్న కోణాలతో సంభాషించడానికి దోహదపడుతుందన్నారు. హ్యాండ్ ఆన్ లెర్నింగ్, డేటా విశ్లేషణ, విజువలైజేషన్, నెట్‌వర్కింగ్, రీసెర్చ్ తదితర అంశాల్లో విద్యార్థులు తమ పరిజ్ఞానాన్ని మరింత మెరుగుపర్చుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చాన్సలర్ ఆచార్య ఎం.విజయ్‌కుమార్, డైరెక్టర్ ఆచార్య ఎం.చంద్రశేఖర్, రిజిస్ట్రార్ ఆచార్య గోపాలరాజు, సెంట్రల్ ఏవో జీ భానుకిరణ్, సెంట్రల్ డీన్ దువ్వూరు శ్రావణి, ఏవో టీ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

మేడే ఘనంగా నిర్వహించుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న కోనాల భీమారావు

తణుకు: ప్రపంచ కార్మికులంతా పండుగలా జరుపుకొనే కార్మికుల పర్వదినం మేడు ఘనంగా నిర్వహించుకోవాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు, స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ అక్కమాంబ టెక్స్‌టైల్స్ ఉపాధ్యక్షుడు కోనాల భీమారావు కోరారు. గురువారం అక్కమాంబ టెక్స్‌టైల్స్ కార్మిక సంఘ కార్యాలయంలో జరిగిన యూనియన్ జనరల్ బాడీ సమావేశానికి భీమారావు అధ్యక్షత వహించి మాట్లాడారు. మేడే కార్మిక ఐక్యత, సంఘటిత పోరాటాలు, మేడే ప్రాముఖ్యత వివరిస్తూ ఘనంగా జరుపుకోవాలని కోరారు. స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆఫ్ అక్కమాంబ టెక్స్‌టైల్స్ కార్యదర్శి తుమ్మలపల్లి శ్రీనివాస్, కోశాధికారి ఎ.గోపాలకృష్ణ, ఉపాధ్యక్షుడు దేవ పెద్దిరాజు, అనంతవిక్రమ్, జి.కనకారావు, పుచ్చకాయల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

భారీ అన్న సమారాధన

తణుకు టౌన్: శ్రీరామ నవమి ఉత్సవాల్లో భాగంగా తణుకు రూరల్ మండలం వేల్పూరు మెరక వీధిలోని శ్రీ కోదండ రామాలయంలో భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామాలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు, గ్రామ కమిటీ అధ్యక్షుడు నున్న దుర్గా ప్రసాద్, సొసైటీ అధ్యక్షుడు పెనుమర్తి వెంకట్రామన్న, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దివ్యాంగ విద్యార్థులకు అభినందనలు



దివ్యాంగ విద్యార్థులను అభినందిస్తున్న ఎంఈఓ పీఎంకే జ్యోతి

తాడేపల్లిగూడెం (టీఓసీ): పదో తరగతి పరీక్షలలో స్థానిక సుబ్బారావుపేట భవిత దివ్యాంగుల శిక్షణ కేంద్రం పరిధిలో తాడేపల్లిగూడెం జెడ్పీహెచ్ఎస్, సుబ్బారావుపేట, మాధవరం, మోదుగుగుంటలకు చెందిన ఐదుగురు విద్యార్థులు పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా గురువారం ఆ విద్యార్థులను కేంద్రం వద్ద ఎంఈఓ పీఎంకే జ్యోతి అభినందనలు తెలిపారు. ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయులు ఎస్‌కే బాల ఈశ్వరయ్య, ఎం.చంద్రకుమారి, దివ్యాంగుల పిల్లలు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

27న పాలిసెట్ ప్రవేశ పరీక్ష

తణుకు అర్బన్: 2024–25 విద్యాసంవత్సరంలో పాలిటెక్నిక్ డిప్లమో కోర్సుల్లో చేరు విద్యార్థులకు స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీన తణుకులో ప్రవేశపరీక్ష నిర్వహించనున్నట్లు పాలిసెట్ అసిస్టెంట్ కో ఆర్డినేటర్, ఎస్ఎంవీఎమ్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ వై.రాజేంద్రబాబు తెలిపారు. తణుకులో 9 పాఠశాలలు, కళాశాలల్లో 2,738 మంది పరీక్షలు రాసేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. విద్యార్థులంతా ఉదయం 10 గంటలకు పరీక్షా కేంద్రాల్లో రిపోర్టుచేయాలని, అభ్యర్థులంతా తమ హాల్ టికెట్స్‌లో పొందుపరిచిన నిబంధనలన్నీ పాటించాలని సూచించారు. అభ్యర్థులు హెచ్‌బీ 2బి పెన్సిల్, రబ్బరు, బ్లాక్ పెన్, పరీక్ష ప్యాడ్, వాటర్ బాటిల్ తెచ్చుకోవాలని వివరించారు. మొబైల్, డిజిటల్ వాచ్, కాలిక్యులేటర్‌లు పరీక్షా కేంద్రాలకు అనుమతించబడవని చెప్పారు. ఈ పరీక్షకు సంబంధించి ఇతర వివరాలకు 26వ తేదీ సాయంత్రం 4 గంటలలోపు తణుకు ఎస్ఎంవీఎం పాలిటెక్నిక్ కార్యాలయంలో నేరుగాను, 08819–224087 ఫోన్ నంబరులో కానీ సంప్రదించాలని ఆయన కోరారు.

మెడికల్ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

తాడేపల్లిగూడెం (టీఓసీ): వివిధ ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ సిబ్బంది సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అనుబంధ ఏపీ మెడికల్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం ఏరియా ఆస్పత్రిలో గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రభుత్వ ఆస్పత్రుల్లో సిబ్బందికి వేతన బకాయిలు చెల్లించాలని, పీఎఫ్, ఈఎస్ఐ సమస్యలు పరిష్కరించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తదితర సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు దూసనపూడి సోమసుందర్, వివిధ అనుబంధ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కోలాహలంగా కొట్టు నామినేషన్

- తరలివచ్చిన వేలాది మంది అభిమానులు
- విజయోత్సవ ర్యాలీగా సాగిన ఊరేగింపు
- మార్మోగిన జై జగన్ నినాదాలు





నామినేషన్ వేయడానికి అభిమానులతో వెళుతున్న డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ, ఎంపీ అభ్యర్థిని గూడూరి ఉమాబాల, ఊరేగింపులో పార్టీ శ్రేణులు

తాడేపల్లిగూడెం: వైఎస్సార్ సీపీ తాడేపల్లిగూడెం అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా కొట్టు సత్యనారాయణ నామినేషన్ ఘట్టం గురువారం అట్టహాసంగా జరిగింది. నియోజకవర్గ నలుమూలల నుంచి వేలాది సంఖ్యలో పార్టీ శ్రేణులు, అభిమానులు తరలివచ్చారు. దీంతో తాడేపల్లిగూడెం పట్టణం జనసంద్రంగా మారింది. ప్రధాన రహదారులన్నీ అభిమానులతో నిండిపోయాయి. ఈ ర్యాలీలో మంత్రి కొట్టు సత్యనారాయణకు దారిపొడవునా మహిళలు హారతులివ్వగా, అభిమానులు పూలమాలలు వేశారు. ఎటుచూసినా విజయోత్సవ సంబరాన్ని తెచ్చే దృశ్యంలా కనిపించే వాతావరణం మధ్య గురువారం డిప్యూటీసీఎం, దేవదాయశాఖామంత్రి కొట్టు సత్యనారాయణ కోలాహలంగా నామినేషన్ దాఖలు చేయడానికి క్యాంపు కార్యాలయం నుంచి కదిలారు. అక్కడి నుంచి నామినేషన్ వేసే ఆర్డీఓ కార్యాలయం వరకు వేలాది మంది శ్రేణులో జోష్‌తో నాయకుడు కొట్టు సత్యనారాయణ వెంట కదిలారు. కెఎన్‌రోడ్డు అంతా వైఎస్సార్ సీపీ రంగుల జెండాలతో, కిక్కిరిసిన కార్యకర్తలతో నిండుగా కనిపించింది. గూడెం పట్టణం, గూడెం.పెంటపాడు మండలాల నుంచి తరలివచ్చిన పార్టీ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలతో నామినేషన్ యాత్ర కొనసాగింది. మంత్రి క్యాంపు కార్యాలయం వద్ద ఉదయం నుంచి సందడి ప్రారంభమైంది. అనుకున్న సమయానికి మంత్రి కొట్టు శ్రేణులతో కలసి ముందుకు కదిలారు. క్యాంపు కార్యాలయానికి నలువైపులా కార్యకర్తల కోలాహలం కనిపించింది. ఈ ర్యాలీలో నరసాపురం ఎంపీ అభ్యర్థిని గూడూరి ఉమాబాల, మాజీ ఎమ్మెల్యేలు ఈలి నాని, పసల కనకసుందరరావు, అప్పడా వైస్ చైర్మన్ వడ్డి రఘురాం, కొట్టు సోదరుడు మురళీ, తాతాజీ, కుమారులు బాలరాజేష్, విశాల్, నాగేంద్ర ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు వేలాది మంది పాల్గొన్నారు.

కొట్టు నామినేషన్‌కు భారీగా తరలి వెళ్లిన పార్టీ శ్రేణులు



విప్పర్రు గ్రామంలో కొట్టుకు మద్దతుగా బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పెంటపాడు: నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా గూడెంలో నామినేషన్ వేసిన కొట్టు సత్యనారాయణకు మద్దతుగా మండల పార్టీ శ్రేణులు, అభిమానులు భారీగా గూడెం తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో మోటార్ సైకిల్ ర్యాలీలు, ప్రదర్శనలు, పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెంటపాడు, కె.పెంటపాడు, విప్పర్రు, పరిమెళ్ల, మీనవిల్లూరు, రామచంద్రపురం, బి.కొండేపాడు, ప్రత్తిపాడు, జట్లపాలెం, ముదునూరు, ఆకుతీగపాడు గ్రామాలు కోలాహలంగా మారాయి. ఉదయం నుంచి ప్రత్యేక వాహనాలు, మోటార్‌సైకిళ్ల మీద గూడెం చేరుకొని పార్టీ అభ్యర్థి కొట్టు సత్యనారాయణకు అనుకూలంగా నినాదాలు చేశారు.

తీవ్ర సంక్షోభంలో దేశ ఆర్థిక మూలాలు



సదస్సులో మాట్లాడుతున్న పరకాల ప్రభాకర్

తణుకు: భారతదేశ ఆర్థిక, రాజకీయ, సామాజిక మూలాలు తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయనీ, ప్రజాస్వామ్య మనుగడ ప్రశ్నార్థకమవుతోందని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు అప్రమత్తతో, ఆలోచించి ఓటు వేయాలనీ ప్రముఖ రాజకీయ, సామాజిక, ఆర్థిక విశ్లేషకులు డాక్టర్ పరకాల ప్రభాకర్ పిలుపునిచ్చారు. ×సంక్షోభంలో రాజ్యాంగం, ఆర్థిక, రాజకీయ మూలాలు¥ అనే అంశంపై స్థానిక సజ్జాపురం లయన్స్ క్లబ్‌లో జరిగిన సదస్సులో ప్రధాన వక్తగా ఆయన మాట్లాడారు. దేశంలో నిరుద్యోగం ఎన్నడూ లేనంత తీవ్రస్థాయిలో పెరిగి పోయిందనీ, విద్యావంతుల్లో నిరుద్యోగం 83 శాతంగా ఉందనీ, ఉద్యోగుల కోసం భారతీయ నిరుద్యోగులు యుద్ధాలు జరుగుతున్నప్పటికీ ఇజ్రాయిల్, ఉక్రెయిన్ దేశాలకు కూడా ప్రాణాలకు తెగించి వెళ్లడానికి సిద్ధపడుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఆకలి సూచిలో దేశం 120వ స్థానంలో ఉందనీ, పేదరికం విలయతాండవం చేస్తోందనీ, ఇంకోవైపు దేశంలోని కొద్దిమంది ధనవంతుల వద్ద అత్యధిక సంపద మూలుగుతుందనీ ఆదాయ, సంపదల అసమానతలను తగ్గించాల్సిన అవసరముందని అన్నారు. బడా ధనవంతులపై సంపదపన్ను వేయాలని ఆయన సూచించారు. పెరిగే ధరలు సామాన్యుడి నడ్డి విరుస్తున్నాయనీ, అన్నదాతలకు అన్యాయం జరుగుతోందని అన్నారు. అల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఉభయ గోదావరి జిల్లాల కార్యదర్శి కామన మునుస్వామి అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో డీవీవీ ఎస్ వర్మ, సామాజిక న్యాయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు పి.మురళి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మలేరియా పట్ల అవగాహన కలిగి ఉండాలి



పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

అత్తిలి: ఇంటి పరిసరాలలో నీటినిల్వలు లేకుండా చూసుకోవడం ద్వారా దోమల ఉత్పత్తిని నివారించవచ్చని అత్తిలి పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ కె నాగరాజు అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని గురువారం అత్తిలి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ మలేరియా అనేది ప్లాస్మోడియం అనే పరాన్న జీవి వలన వస్తుందని, చలి, జ్వరం, వణుకు మలేరియా లక్షణాలు అని అన్నారు. మలేరియా వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సీహెచ్ఓ పి మురళి, హెచ్ఈ జి ప్రమీలారాణి, హెచ్‌వీ పి అమ్మాజీ, ఎంపీహెచ్ఏ జెఎస్ గనిరాజు, ఎస్ వెంకట్రాజు, ఏఎన్ఎమ్, ఆశాలు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం (టీఓసీ): మలేరియా వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మలేరియా సబ్ యూనిట్ హెల్త్ అధికారి వై.వి.లక్ష్మణరావు అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా పట్టణ పరిధిలోని ఆరోగ్య కేంద్రాలైన వీకర్స్ కాలనీ, బేబి సెంటర్ జంక్షన్, కడకట్ల, యాగర్లపల్లి అర్బన్ హెల్త్ సెంటర్‌లలో గురువారం మలేరియా–నివారణపై ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు జరిగాయి. వైద్యాధికారులు డాక్టర్ శ్రావ్య, డాక్టర్ అనీషా, డాక్టర్ తనూజలు హాజరై మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా మలేరియా నిర్మూలనకు విశేష కృషి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆశాలు, ఆరోగ్య కార్యకర్తలు, సహాయకులు, తదితరులు పాల్గొన్నారు.

యాస్మిన్‌ను సత్కరించిన మంత్రి కారుమూరి



తణుకులో పదో తరగతి విద్యార్థిని యాస్మిన్‌ను అభినందిస్తున్న మంత్రి కారుమూరి

తణుకు అర్బన్: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో 596 మార్కులతో స్టేట్ రెండవ ర్యాంకు సాధించిన తణుకు 18వ వార్డుకు చెందిన విద్యార్థిని ఎండీ యాస్మిన్‌ను రాష్ట్ర మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు సత్కరించారు. గురువారం మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలిసిన విద్యార్థిని యాస్మిన్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి కారుమూరి మాట్లాడుతూ పిల్లలపై తల్లి తండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముచేయకుండా విద్యనభ్యసిస్తున్న తీరు అభినందనీయమన్నారు. 18వ వార్డు ఇన్‌చార్జ్ సప్పా బలరామకృష్ణ, నాయకులు షేక్ సలీం తదితరులుపాల్గొన్నారు.

లోహ క్షయం నివారణపై విస్తృత పరిశోధనలు

తాడేపల్లిగూడెం: లోహ క్షయం నివారణపై విస్తృత పరిశోధనలు ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్నాయని ఏపీ నిట్ మెటాలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ రఫీ మహ్మద్ అన్నారు. ప్రపంచ లోహ క్షయం అవగాహన దినోత్సవాన్ని నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంఎంఈ విభాగం సహకారంతో రీసెర్చ్ డిసిమినేషన్ అనే అంశంపై గురువారం విద్యార్థులకు వర్క్‌షాపు నిర్వహించారు.

సంక్షేమ పాలనకు జగన్‌ను గెలిపిద్దాం



తణుకు అర్బన్ 2వ వార్డులో వృద్ధురాలితో మంత్రి కారుమూరి అల్లుడు దిలీప్‌కుమార్, పార్టీ శ్రేణులు



తణుకు అర్బన్ 25వ వార్డులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి కారుమూరి కోడలు కీర్తి

గ్రామాల్లో ఉత్సాహంగా వైఎస్సార్ సీపీ నాయకుల ప్రచారాలు



తణుకు టౌన్ పైడిపర్రులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్



తణుకు టౌన్ దువ్వలో ఎన్నికల ప్రచారం చేస్తున్న మండల పార్టీ అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు



ఇరగవరం: వేండ్రవారి పాలెంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి కారుమూరి అల్లుడు దిలీప్ కుమార్

తణుకు అర్బన్: తణుకు అసెంబ్లీ అభ్యర్థి మంత్రి కారుమూరి నాగేశ్వరరావును, నరసాపురం ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాలను గెలిపించాల్సిందిగా తణుకులో నిర్వహిస్తున్న ప్రచారం హోరెత్తింది. తణుకు 2వ వార్డులో మంత్రి కారుమూరి అల్లుడు దిలీప్‌కుమార్ గురువారం గడపగడపకు వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి సంక్షేమ ప్రభుత్వాన్ని మళ్లీ తీసుకు రావాలని ప్రజలను కోరారు. తణుకు 25వ వార్డులో మంత్రి కారుమూరి కోడలు కారుమూరి కీర్తి ప్రజలంతా తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి మంత్రి కారుమూరిని, ఎంపీగా గూడూరి ఉమాబాలను గెలిపించాల్సిందిగా కోరారు. అర్హులందరికీ పారదర్శకంగా సంక్షేమం అందాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, పట్టణ మహిళాధ్యక్షురాలు నూకల కనక దుర్గ, 2వ వార్డు నాయకులు సంగిరెడ్డి శ్రీనివాస్, రంభ నాగేశ్వరరావు, చోడే గోపి, బెజ్జవరపు సాక్షి, 25వ వార్డు నాయకులు రేలంగి రాంబాబు, పైడి పద్మ, సత్తి సురేష్‌రెడ్డి, షేక్ ఫహీమా, షేక్ అబ్దుల్ ఖాదర్ జిలాని, శకుంతల, ధనలక్ష్మి, నాసరి పార్థసారథి, గొర్తి రవికుమార్, యారబాటి రామకృష్ణ పాల్గొన్నారు.

సంక్షేమానికి ఓట్లేసి గెలిపించండి

తణుకు టౌన్: రాష్ట్రంలో పేదలందరికీ సంక్షేమ, అభివృద్ధి పథకాలను అందజేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసేందుకు ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ కోరారు. గురువారం సాయంత్రం తణుకు పైడిపర్రులోని అంబికా నగర్, సంజయ్ గాంధీ నగర్‌ల్లో ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదలందరికీ అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందజేశారని తెలిపారు. రాబోయే ఎన్నికలలో తణుకు ఎమ్మెల్యేగా కారుమూరి వెంకట నాగేశ్వరరావు, నరసాపురం ఎంపీగా గూడూరి ఉమాబాలను ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ మారిశెట్టి శివశంకర్, పట్టణ సచివాలయాల కన్వీనర్ ఇండుగపల్లి బలరామకృష్ణ, కె విశ్వేశ్వరరావు, కొత్తపల్లి చరణ్, డీ హేమ శ్రీలత, చినిమిల్లి సాంబశివరావు, త్రినాథ్, ఎస్ శ్రీనివాస్, తమ్మయ్య నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

దువ్వలో..

తణుకు మండలం దువ్వ గ్రామంలో మండల వైఎస్సార్ సీపీ పార్టీ అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు ఆధ్వర్యంలో గ్రామ కమిటీ నాయకులు, కార్యకర్తలు గ్రామంలో ఇంటింటికి తిరిగి ఓట్లను అభ్యర్థించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అడ్డా బాబు, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎస్ గోపాల కృష్ణ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగం ఆనంద్‌కుమార్, మండల రైతు విభాగం అధ్యక్షుడు దండు కృష్ణంరాజు, యూత్ అధ్యక్షుడు సునీల్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీకి మద్దతుగా ప్రచారం

ఇరగవరం: రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకి ఓట్లు వేసి మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకుందామని మంత్రి కారుమూరి నాగేశ్వరరావు అల్లుడు దిలీప్ కుమార్ అన్నారు. గురువారం ఇరగవరం మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. ఇరగవరం, వేండ్రవారి పాలెంలో దిలీప్ కుమార్ పాల్గొని ఇంటింటా, ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలన్నారు. అలాగు ఎమ్మెల్యేగా కారుమూరి నాగేశ్వరరావును, ఎంపీగా గూడూరి ఉమాబాలను గెలిపించుకోవా న్నారు. డీసీఎంఎస్ డైరెక్టర్ పెన్మెత్స సుబ్బరాజు, ఎంపీపీ కొప్పిశెట్టి అలివేలు మంగ తాయారు, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు వెలగల సాయిబాబా రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కొప్పిశెట్టి దుర్గా ప్రసాద్, కె ఇల్లిందలపర్రు, ఇరగవరం సొసైటి అధ్యక్షుడు మల్లిరెడ్డి నాగార్జున, చవ్వాకులు శ్రీనివాస్, సర్పంచ్ కంకిపాటి శ్రీనివాస్, ఏఎంసీ ఉపాధ్యక్షుడు మామిడి శెట్టి శ్రీనివాస్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు కుడిపూడి నాగ సత్యనారాయణ, కడలి కుమార్, శీలబోయిన శ్రీనివాస్, బొక్క శ్రీనివాస్, జేసీఎస్ కన్వీనర్ దినేష్ రెడ్డి, చోడే జోషి, కటారి రాంబాబు,జాలి సుబ్బరావు, సత్తి వెంకట రెడ్డి, జుత్తిగ కిషోర్, ఆయా గ్రామాల్లోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు

పెంటపాడు: మండలంలోని పెంటపాడు ప్రభుత్వ బేసిక్ స్కూల్లో 13 మంది ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులు పదో తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు స్కూలు హెచ్‌ఎం ఎస్. రాజేష్, విలీనవిద్యా ఉపాధ్యాయురాలు సాయి స్వరూపలు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూలు విద్యాకమిటీ చైర్మన్ సత్తి సుగుణ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

తాడేపల్లిగూడెం (టీఓసీ), పెంటపాడు: తాడేపల్లిగూడెం ఫీడర్‌కు వార్షిక మరమ్మతుల నిమిత్తం ఈ నెల 26వ తేదీ శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు వన్‌టౌన్‌లోని పాతూరు ఇండోర్ సబ్ స్టేషన్ పరిధిలో పీ అండ్ టీ కాలనీ, మసీద్ ఏరియా, మహలక్ష్మినగర్, ఇతర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీ ఈపీడీసీఎల్ తాడేపల్లిగూడెం ఈఈ ఎస్.వెంకటేశ్వరరావు తెలిపారు. అదే విధంగా టూ టౌన్‌లోని టౌన్ ఫీడర్, మార్కెట్ ఫీడర్, జువ్వలపాలెం ఫీడర్, పెంటపాడు ఫీడర్‌లకు సంబంధించి విద్యుత్ తీగలకు అడ్డంగా ఉన్న చెట్లు కొమ్మలను తొలగించే నిమిత్తం బ్రహ్మానందరెడ్డి మార్కెట్, భాగ్యలక్ష్మి పేట, రామచంద్రరావుపేట, సవిత్రుపేట, శ్రీదేవి పుంత, రిక్షా పుంత, శివాలయం స్ట్రీట్, తదితర ప్రాంతాల్లోనూ, పెంటపాడు మండలంలోని పెంటపాడు, ముదునూరు, వెస్ట్ విప్పర్రు, ఆకుతీగపాడు, కె.పెంటపాడు, జట్లపాలెం, విద్యుత్ సరఫరా ఉండదని చెప్పారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

సంక్షేమ పథకాలతో పెరిగిన ప్రజల జీవనప్రమాణాలు



ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

అత్తిలి: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన వినూత్న సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందాయని మంత్రి కారుమూరి నాగేశ్వరరావు అన్నారు. గురువారం రాత్రి అత్తిలిలో టైలర్స్, ఆటోడ్రైవర్స్, మెకానిక్స్, ప్రైవేటు ఎలక్ట్రీషియన్స్, చిల్లరవర్తక సంఘం, బ్రాహ్మణ సేవా సంఘం, గోతులదొడ్డి సంఘం, తూర్పుకాపు సంఘం, యాదవ సంఘం, ఆర్యవైశ్య సంఘం, శెట్టిబలిజ సంఘాలతో మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా పారదర్శకంగా సంక్షేమ పథకాలను ప్రతీగడప వద్దకు అందజేసిన ఘనత వైఎస్సార్ సీపీకే దక్కుతుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆటో డ్రైవర్లు, టైలర్స్‌కు వారి ఖాతాలకు నగదు జమ చేసారన్నారు. కరోనా కష్టకాలంలో కూడా ఏఒక్క సంక్షేమ పథకం ఆగకుండా ఇచ్చిన మాట ప్రకారం ప్రతీ కుటుంబానికి సంక్షేమ లబ్ధి అందజేశారన్నారు. ప్రజలకు మంచి చేస్తున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి మీరంతా అండగా ఉండాలని కోరారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతీ కుటుంబానికి ఏదో ఒక రూపంలో సంక్షేమ లబ్ధి పొందిందని, ఈపథకాలన్నీ భవిష్యత్‌లో కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా గూడూరి ఉమాబాలను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అత్తిలి ఏఎంసీ చైర్మన్ బుద్దరాతి భరణీ ప్రసాద్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ, సర్పంచ్ గంటావిజేతనాగరాజు, ఉపసర్పంచ్ మద్దాల శ్రీనివాస్, జెడ్పీ కోఆప్షన్ మెంబర్ మహ్మద్ అబీబుద్దీన్, మాజీ ఏఎంసీ చైర్మన్ కూనపరెడ్డి జయరాజు, వైఎస్సార్ సీపీ నాయకులు రంభసూరిబాబు, రంభ రాంబాబు, కంకటాల సతీష్, గారపాటి నాగరాజు, పెన్మెత్స రామరాజు, నల్లమిల్లి శ్రీనివాసరెడ్డి, ఆకుల చినబాబు, బి ప్రవీణ్‌రాయ్, గంటా నాగరాజు, సర్పంచ్‌లు కళిరెడ్డి బాలాజీ, శింగంశెట్టి శ్రీనివాస్, రామిశెట్టి రాము, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులకు అండగా ఉంటా..

తణుకు టౌన్: ఆర్యవైశ్యుల ఆత్మ గౌరవాన్ని కాపాడటంతో పాటు వారికి వైఎస్సార్ సీపీ అండగా ఉంటుందని మంత్రి కారుమూరి నాగేశ్వరరావు చెప్పారు. బుధవారం రాత్రి తణుకు పట్టణంలోని ఆర్యవైశ్య కల్యాణ మండపంలో జరిగిన ఆర్యవైశ్య ఆత్మీయ సమావేశంలో మంత్రి కారుమూరి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పట్టణంలో శిథిలావస్థకు చేరిన పొట్టి శ్రీరాముల విగ్రహాలు, మహాత్మా గాంధీ విగ్రహాలను ఆధునీకరించినట్లు తెలిపారు. అలాగే రాష్ట్ర విభజన అనంతరం రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని, పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమాలకు గత ప్రభుత్వం స్వస్తి పలకగా ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యక్రమంగా రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చిరు వ్యాపారాలు చేసుకునే ఆర్యవైశ్యులకు అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. నరసాపురం ఎంపీ అభ్యర్థి భర్త గూడూరి జగదీష్ కుమార్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మానేపల్లి శ్రీనివాస్, తణుకు చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు మాజేటి ప్రకాశ్, మన్యం అప్పారావు, జల్లూరి జగదీష్, ఇతర ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.